రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మైనింగ్ జోన్‌ను రద్దు చేయాలి

**మాజీ ఎంపిపి జ్యోతి శ్రీనివాస్‌నాయక్**

**యాచారం, నవంబర్ 29 ప్రభాతవార్త**

మండలంలో మైనింగ్ జోన్‌ను తక్షణమే రద్దు చేయాలని మాజీ ఎంపిపి జ్యోతి శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యాచారం, మొండిగౌరెల్లి రెవిన్యూ పరిధిలోని మైనింగ్ జోన్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులు, స్థానిక ప్రజలు ఎంతగానో నష్టపోతారన్నారు. కంకర మిషన్ల వల్ల వచ్చే దుమ్ము, ధూళితో వ్యవసాయం చేసుకునే రైతులు ఇబ్బందులు పడతారన్నారు. రైతులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో మైనింగ్ జోన్ ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న విషయం తెలిసిందేనన్నారు. మళ్లీ అధికారులు, ప్రభుత ్వం చాపకింద నీరులా మైనింగ్ జోన్‌కు అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఎంపిపిగా ఉన్న హయాంలోనే మైనింగ్ జోన్‌ను అడ్డుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మైనింగ్ జోన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## షర్మిలకు నైతిక హక్కు లేదు : వైస్ ఎంపిపి

**ఆమనగల్లు, నవంబర్29, ప్రభాతవార్త:** ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుట్రలు పన్నుతున్నారని మండల వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి విమర్శించారు. నాడు తెలంగాణను స్వాగతించని ఆమెకు ప్రత్యేక రాష్ట్రంలో పాదయాత్ర చేసే నైతిక హక్కు లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల రైతు విభాగం అధ్యక్షుడు రూపం వెంకట్‌రెడ్డి, నేనావత్ విజయ్‌లతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్‌టిపి పార్టీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన పాదయాత్రకు ప్రజల మద్దతు కరువైందని, అర్థరహిత ఆరోపణలు, పసలేని విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ఆమె తాపత్రయ పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజేపి, కాంగ్రెస్ పార్టీలు షర్మిళను బాణంగా వాడుకుని ప్రత్యేక రాష్ట్రంపై వదిలాయని జక్కు విమర్శించారు. ఎవ్వరూ ఎన్ని కుట్రలు పన్నిన తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ పక్షాన నిలబడుతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ కళాశాలలో ఆకతాయిల వేధింపులు

### అమ్మాయిల పట్ల అసభ్య ప్రవర్తన

### అడ్డుకోబోతే వీధి రౌడీల్లా దాడులు

### కళాశాలకు రావాలంటే భయమేస్తుందంటున్న విద్యార్థినులు

### కళాశాలను సందర్శించిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు

### ఎస్పీకి ఫిర్యాదు చేసిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్



విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు

**తాండూరు, నవంబరు 29, ప్రభాతవార్త :** మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం ఎన్ని కఠిన చట్టాలు తీసుకువచ్చినా ఆకతాయిల వేధింపులను కట్టడి చేయలేకపోతున్నాయి. కళాశాల విద్యార్థుల పట్ల వేధింపులు అధికమయ్యాయి. వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకతాయిల వేధింపులు జోరుగా కొనసాగుతున్నాయి. కొందరు ఆకతాయిలు కళాశాలకు వచ్చే అమ్మాయిలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. అడ్డు చెప్పేందుకు వెళ్లే విద్యార్థులు, విద్యార్థి నాయకులపై ఆకతాయిలు భౌతిక దాడులకు దిగుతున్నారు. కళాశాలకు రావాలంటే భయమేస్తుందంటూ విద్యార్థినులు వాపోతున్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేస్తే వారిపై కూడ దాడులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఆకతాయిలకు అడ్డుచెప్పేందుకు అధ్యాపకులే భయపడుతున్నారంటే వారు ఎంత దిగజారి ప్రవర్థిస్తున్నారో చెప్పనక్కరలేదు. పట్టణ నడిబొడ్డున ఉన్న కళాశాలలో విద్యార్థినిలపై ఇంత దౌర్జన్యంగా వేధింపులు, దాడులు జరుగుతుంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన షీటీమ్, పోలీసులు నిఘా లేకపోవడంతోనే అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ విషయం పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుని దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మంగళవారం బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. ఆకతాయిల వేధింపులతో కళాశాలకు రావాలంటేనే భయమేస్తుందంటూ విద్యార్థినులు రోదిస్తూ ఆవేధన వ్యక్తం చేశారు. కళాశాల ప్రాంగణంలో తమపట్ల కొందరు ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. బాత్రూంల వద్ద వీడియోలు తీస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఆకతాయిలను అడ్డుకునేందకు విద్యార్థులు వస్తే కొందరు బైకులపై వచ్చి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని వాపోయారు. కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేస్తే దాడులు చేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని విద్యార్థులు విలపించారు. వెంటనే స్పందించిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఈవిటీజింగ్ నుంచి విద్యార్థినులకు రక్షణ కల్పించాలని కోరారు. అమ్మాయిలను వేధిస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాల నుంచి వచ్చే సమయంలో పోలీసులు నిఘా పెంచాలని కోరారు. షీటిమ్ సిబ్బందిని పెచాలని అన్నారు. అదేవిదంగా కళాశాల వద్ద సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. వెంటనే జిల్లా ఎస్పీ కోటిరెడ్డి కళాశాల వద్ద పోలీసులు బందోబస్తు కల్పించాలని డిఎస్పీ శేఖర్‌గౌడ్‌ను ఆదేశించడంతో పట్టణ ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, షీటిం సిబ్బందితో కలిసి కళాశాల వద్దకు చేరుకొని ఆరా తీశారు. కళాశాల వద్ద అమ్మాయిలకు రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. షీటిం ద్వార కళాశాల వేళల్లో గస్తీ నిర్వహిస్తామని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.



వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు బీఆర్ఎస్ (టీఆర్ఎస్)పార్టీ కాండువా కప్పిపార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

## ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షతులై బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్**

**కోట్‌పల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త;** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి పనులు జరుగుతాయని కోట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. మంగళవారం నాడు వికారాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నారం,కరీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ సమక్షంలో పార్టీ కాండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.ఎన్నారం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ సువర్ణమ్మ, వాటర్‌షెడ్ చైర్మన్ పి.శ్రీనివాస్‌రెడ్డి, యువ నాయకులు కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు వి.అనిల్‌కుమార్, వి.జ్యోతి,సి. వెంకటయ్య, పి.నర్సిం ంలు,మాజీ వార్డు సభ్యులు ఎల్లయ్య,కే బాలయ్య,ఎన్నారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యేసయ్య, బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, నర్సిం ంలు, మల్లేష్,గోపాల్ వారి అ ంచరులు కాంగ్రెస్, బిజెపి పార్టీ నుండి 200 మంది, కరీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సామెల్,అశోక్,నాగయ్య,నసీర్, సలీమ్,సాధత్, శాకీర్, హర్షత్ ఖాళీద్,పాండు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారు మాట్లాడారు, ఎలాంటి విబేధాలు లేకుండా సమన్వయంతో ముందుండి ఉన్నవారు, కొత్తగా చేరిన వారు కలసి కట్టుగా పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూవికారాబాద్ నియో జకవర్గ చరిత్రలో అనిత్యం 24 గంటలు నే ఎన్నానంటూ...ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఏకైక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అని,వారి పని విధానం నచ్చి పార్టీలో చేరుతున్నమని వారు పేర్కొన్నారు.

## ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్**



ఆధార్ కార్డు అప్‌డేట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆమోయ్‌కుమార్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 29, (ప్రభాతవార్త) :** పదేళ్ల వ్యవధి దాటిన ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని కలెక్టర్ ఆమోయ్‌కుమార్ సూచించారు. మంగళవారం ఆధార్ కార్డు అప్‌డేట్‌కు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా రూపొందించిన వాల్ పోస్టర్లను రంగారెడ్డిజిల్లా కలెక్టర్ ఆమోయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవడం వల్ల అనేక రకాల ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలకు, బ్యాంకు సేవలకు ఆటంకాలు లేకుండా ఉండేందుకు గాను పదేళ్ల క్రితం ఆధార్ పొందిన ప్రతి ఒక్కరూ ప్రస్తుతం తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, ఉపకార వేతనాలకు ధరఖాస్తు చేసుకునేందుకు, ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేసేందుకు, దేశ వ్యాప్తంగా ఏ ప్రాంతం నుంచి అయిన పొందేందు అప్‌డేట్ చేసుకున్న ఆధార్ ఉపయోగపడుతుందని వివరించారు. పేరు, పుట్టిన తేదీ, చిరునామా తదితర వివరాలతో కూడిన ధృవీకరణ పత్రాలు సమర్పించి సమీపంలో గల ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్‌చేసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆధార్ కార్డును అప్‌డేట్ చేయించుకోవాలని ఆయన కోరారు.

# ఉపకార వేతనాల దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ఆదేశం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,ప్రభాతవార్త**

పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుల ప్రక్రియను డిసెంబర్ 2లోపు చేపట్టాలని కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో పోస్ట్ మెట్రిక్,ఫ్రీ మెట్రిక్ ఉపకార వేనతాలపై సంభందిత శాఖల అధికారులతో కలిసి ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సహాయ సంక్షేమ అధికారులు,మండల విద్యాధికారులు, ప్రదానోపాద్యాయులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో 85 వివిధ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందేలా చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. 2022-23 విద్యా సంవత్సరానికి 11475 మంది విద్యార్థులు రెన్యువల్ చేసుకోవాల్సి ఉండగా 6530 మంది మాత్రమే ఉపకార వేతనాలకై ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.అదే విధంగా నూతనంగా 7084 మంది ఉపకార వేతనాలకు అర్హులు కాగా కేవలం 2291 మంది మాత్రమే ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, పూర్తిస్థాయిలో విద్యార్థులు ధరఖాస్తులు చేసుకునేలా సంభందిత అధికారులు,సిబ్బంది కృషి చేయాలని తెలపాఉ.నూతనంగా ఉపకార వేతనాలకై ధరఖాస్తు చేసుకునే ప్రక్రియను డిసెంబర్ 5లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఎస్సీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాజీవ్ విద్యా దీవెన పథకం కింద 647 మంది రెన్యువల్ చేసుకోవాల్సి ఉండగాఈ 566 మంది 9,10 తరతగి విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని,అదే విధంగా న్యూ స్కీం కింద 5 నుడి 8వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న 692 మంది రెన్యువల్ చేసుకోవాల్సి ఉండగా 506 మంది ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని,మిగిలోపోయిన విద్యార్థులందరూ ధరఖాస్తులు చేసుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనా లను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు తోడ్పాటునం దించాలని ఆయన తెలిపారు.జిల్లాలోని ఎక్కువమంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తే అధికారులకు,జిల్లాకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు.అధికారులు,పాఠశాలల ప్రిన్సిపాల్‌లు సమన్వయంతో పనిచేసి వంద శాతం ఉపకార వేగనాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశాలకు వచ్చే ముందు సమగ్ర సమాచారంతో సమావేశాలకు హాజరుకావాలని అదనపు కలెక్టర్ సూచించారు.సమీక్షా సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేషం,వెనుబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్,అల్పసంఖాక వర్గాల సంక్షేమ అధికారి సుధారాణి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

## జర్నలిస్టులకు తీపి కబురు

**- జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఉత్తర్వులు జారీ చేసిన డీఈఓ**

**- విద్యాశాఖ మంత్రి, కలెక్టర్‌కు జర్నలిస్టులు ధన్యవాదాలు**

**- టీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్**



జర్నలిస్టుకు రాయితీ పత్రాన్ని అందజేస్తున్న డీఈఓ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 29, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 2022 -23 విద్యాసంవ్సరానికి గాను జర్నలిస్టు పిల్లల చదువుల నిమిత్తం 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీచేయాలని జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌ల నాయకత్వంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, కలెక్టర్ ఆమోయ్ కుమార్‌లకు విని పత్రం ఇవ్వడంతో వెంటనే వారు స్పందించి సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ గారికి చెప్పడం జరిగింది. వారు వెంటనే అక్రిడేషన్ జర్నలిస్టులకు 50 శాతం రాయితీ ఇచ్చే విధంగా అర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. దీంతో జిల్లా జర్నలిస్టులు అంత విద్యాశాఖ మంత్రి, కలెక్టర్ గార్లకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

## జీపీ లేఔట్లలో స్థలాలు రిజిస్ట్రేషన్ చేయాలని ధర్నా

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ పరిధిలోని లేఔట్లలో స్థలాలను వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని తెలంగాణ రియల్టర్ల అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నర్సయ్య డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు మంగళవారం రియల్టర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులు వేముల గోవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎస్ఆర్ఓ ముందు నిరసన ర్యాలీ జరిపి రియల్టర్లు నినాదాలు చేశారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య హాజరై మాట్లాడుతూ 2020 సంవత్సరంలో నిలిపివేసిన గ్రామపంచాయతీ లేఔట్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషను చేయాలన్నారు. ఈసమస్య పరిష్కారం కోసం రియల్టర్లతో పాటు వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన స్థలాల యాజమానులు కూడా ముందకు వచ్చి ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. జీపీ వెంచర్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిపోయిందని యువతకు ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ లేకుండా పాత పద్ధతిలోనే జీపీ లేఔట్ల ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టి.మహేశ్, మండల ప్రధానకార్యదర్శి వై.మధుకుమార్, వరి ్కంగ్ ప్రెసిడెంట్ మన్నె నందు, ఉపాధ్యక్షులు కె.రాజశేఖర్, కె.బుచ్చిరెడ్డి, చింతల భాస్కర్‌రెడ్డి, వి.రఘు, కె.సుధాకర్, బాలరాజ్, ఎ.శ్రీకాంత్, ఎన్.శ్రీశైలం, యజ్ఞదత్తు, రవీందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.




ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న రియల్టర్లు

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి

**బిజెవైఎం చేవెళ్ల మండల అధ్యక్షుడు సత్యనారాయణ**

**చేవెళ్ల, నవంబర్ 29, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని బిజెవైఎం చేవెళ్ల మండల అద్యక్షుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ నియమకాలను చేపట్టాలని మంగళవారం చేవెళ్ల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా బిజెవైఎం చేవెళ్ల మండల అద్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగ నియమకాలను చేపడుతామని ఊక దుంపుడు ప్రకటనలు చేసి ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వంకు గుణపాఠం చేప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఉద్యోగ నియమకాలను మాత్రం చేపట్టలేదన్నారు. ఉద్యోగ నియమకాలు లేక నిరుద్యోగులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సిఎం కేసిఆర్ ఉద్యోగ భృతిచేల్లిస్తామని అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ భృతిపై మాట్లాడంలేదన్నారు. నోటిఫికేషన్‌లు జారీ చేసి సంవత్సరం గడుస్తున్న ఇప్పటికి ఉద్యోగాలను మాత్రం భర్తీ చేయలేదన్నారు. ఉద్యోగాల నియకాల జాప్యం వలన నిరుద్యోగులు కోచింగ్ సెంటర్‌లో, హస్టల్‌లో ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించకుంటే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తం అందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షుడు క్రిష్ణామోహన్, అంజన్‌యాదవ్, బండారి శేఖర్‌రెడ్డి, రవీందర్, రామక్రిష్ణ,రంజీత్, రవీందర్ తదితరులు పాల్గోన్నారు.



తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెవైఎం చేవెళ్ల మండల అధ్యక్షుడు సత్యనారాయణ

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 29, ప్రభాతవార్త**

అర్హులైన యువతీ, యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని కాప్రలోని కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓటరు నమోదుపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ అర్హులైన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు అనేది వజ్రాయుధం అని అన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్‌లలో డిసెంబరు 3,4తేదీలలో కొత్త ఓటర్ల నమోదుకు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు, బిఎల్‌ఓలు ఉండి ఓటరుగా పేర్లు నమోదు చేసుకుంటారని అన్నారు. డిసెంబరు 8వ తేదీలోగా ఓటరు నమోదు కార్యక్రమం పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీనివాస్‌మూర్తి, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిసి శంకర్, కాప్ర తహసీల్దార్ అనిత, బూత్ లేవల్ ఆఫీసర్లు, కళాశాల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా దెబ్బ తీయడానికే బురద చల్లుతున్నారు

### మండల వైస్ ఎంపిపి జలాల్‌పురం సత్తిరెడ్డి

**కీసర,నవంబరు29,ప్రభాతవార్తః** తనను రాజకీయంగా దెబ్బతీయడానికే నాపై బురద చల్లుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండల వైస్ ఎంపిపి జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి ఆరోపించారు.మంగళవారం కీసరలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కీసర రెవెన్యూ పరిధిలోని 312 సర్వే నంబరులో గత 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నానన్నారు.312 సర్వే నంబరులో 1 ఎకర 15 గుంటల భూమిని 1986లో కొనుగోలు చేశానన్నారు.అయితే కీసర గ్రామ సర్పంచ్ నాయకపు మాధురి భర్త వెంకటేష్ 315 సర్వే నంబరులో గత ప్రభుత్వాలు 60 గజాల చొప్పున ఇవ్వడం జరిగిందని అయితే 312 సర్వే నంబరులో ఉన్న తన భూమికి 315లో ఉన్న భూమికి తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.సర్పంచ్ భర్త నాయకపు వెంకటేష్ తనను రాజకీయంగా బదలాం చేయడానికే జిల్లా కలెక్టర్,తహశీల్దార్‌లకు ఫిర్యాదు చేశారన్నారు.నాకు 312 సర్వే నంబరులో ఉన్న భూమినే నేను సేద్యం చేస్తూ బ్రతుకుతున్నానని తెలిపారు.ఫిర్యాదు చేసిన సర్వే నంబరు భూమికి తనకు ఎలాంటి సంబందం లేదన్నారు.రాజకీయంగా దెబ్బ తీయడానికే సర్పంచ్ భర్త ఇదంతా చేస్తున్నారని అన్నారు.కీసర గ్రామ పంచాయతీలో ఎన్నో అక్రమాలు,అవినీతి జరుగుతున్నాయని అది అడిగినందుకే తనపై రాజకీయంగా బురద చల్లుతున్నారన్నారు.అధికారులు పూర్తి స్దాయిలో సర్వే చేసి తనకు న్యాయం చేయాలన్నారు.

## ఎంపీ లక్ష్మణ్ ఆత్మీయ సన్మానసభను జయప్రదం చేయాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సొసైటీ చైర్మన్ రాంరెడ్డి, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** రాజ్యసభసభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆత్మీయ సన్మానసభను ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం లక్ష్మణ్ ఆత్మీయసన్మానసభ కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. డిసెంబర్ 4న ఘట్‌కేసర్‌కు చెందిన రాజ్యసభ సభ్యులు-బిజెపి ఓబిసి మోర్చ జాతీయ అధ్యక్షులు, పార్లమెంటరీబోర్డుకమిటీ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు ఆత్మీయ సన్మానసభ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఘట్‌కేసర్‌లోని డిల్లి పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు రాజకీయాలకు అతీతంగా జరిగే లక్ష్మణ్ సన్మానసభకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పట్టణప్రజలు, అభిమానులు అధికసంఖ్యలో హజరై సభను జయప్రదం చేయాలని నేతలు కోరారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, బిజెపి గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాయక్, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులుగౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, నాయకులు గడిల సంజీవరెడ్డి, బర్ల హరిశంకర్, ఎండి.సిరాజ్‌లు పాల్గొన్నారు.

## మత్స్యకారులు అభివృద్ధి చెందాలి

### మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్



కోట్‌పల్లి ప్రాజెక్టులో చేప పిల్లలను వదలిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, కోట్‌పల్లి సర్పంచు నక్కల విజయలక్ష్మి

**కోట్‌పల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసీఆర్ గారు తెలంగాణలో మత్స్యకారులు అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్‌రెడ్డి గారి ఆదేశాల ప్రకారం మంగళవారం నాడు కోట్‌పల్లి ప్రాజెక్టులో 10.4 పది లక్షల నలభై వేల చేప పిల్లల ు కోట్‌పల్లి మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టులో విడవడం జరిగిందని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కోటపల్లి మత్స్యశాఖ కమిటీ సభ్యులు, కోట్‌పల్లి సర్పంచ్, న్కకల విజయలక్ష్మి, మత్స్యశాఖ జిల్లా అధికారి చరితరెడ్డి,ఉప సర్పంచ్ రియాజ్, కోట్‌పల్లి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సుశీల్‌కుమార్, యువజన నాయకులు దినేష్ కుమార్, బుగ్గాపురం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నర్సింలుగౌడ్, లింగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు అనంతరెడ్డి,వార్డు సభ్యులు,రమేష్ సహకార సంఘం సభ్యులు సాయిబ్రామ్,బిచ్చప్ప,మొగులప్ప,ఇక్బాల్, పీటర్, శ్రీనివాస్‌గౌడ్,రమేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలను రేవంత్‌రెడ్డి ఎదగనివ్వడం లేదు

### టీఆర్ఎస్ నాయకులు రెడ్డి శ్రీనివాస్

**కొడంగల్ రూరల్, నవంబరు 29 (పభాతవార్త)ః** కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలను రేవంత్‌రెడ్డి ఎదగనివ్వడం లేదని టీఆర్ఎస్ నేత రెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఆర్ఎస్ నియోజకవర్గ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రేవంత్‌రెడ్డి కోసం పని చేస్తున్నా సముచిత స్థానం దక్కకపోవడంతోనే పార్టీకి రాజీనామా చేశానన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ నాయత్వాన్ని బలపర్చేందుకు ఎన్నో ఉద్యమాలు చేశామన్నారు. రేవంత్‌రెడ్డి వెనకబడిన వర్గాలను ప్రోత్సహిస్తారని అనుకున్నా...అణగదొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నాయకులను అణగదొక్కేందుకు పనిగా పెట్టుకున్నారన్నారు. మొదటి సారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో నందారం కుటుంబం అంటే తనకు గౌరవం అని చెప్పి వారిని సైతం అణగదొక్కుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సమయం ఇవ్వకుండా కేవలం టీవీలు, పత్రికల్లోనే కనిపిస్తూ అన్యాయానికి గురి చేస్తున్నారన్నారు. 2014 నుంచి రేవంత్‌రెడ్డి కోసం పని చేసి 8 కేసులు తనపై నమోదు కావడంతో కోర్టుల చుట్టు తిరుగుతున్నా ఏనాడు పట్టించుకోలేదన్నారు. రేవంత్‌రెడ్డిని కలిసేందుకు హైదరాబాద్‌కు వెళ్లినా అక్కడ కూడ సమయం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఆలోచించుకోవాలని రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు అయిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దిగజారిపోతుందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి చేతిలోనే కాంగ్రెస్ పార్టీ ఉంటే తెలంగాణలో పార్టీకి పునాదులు లేకుండా పోవడం ఖాయం అని ఆరోపించారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు ఎండీ.జావీద్, నరేశ్, మహేశ్, పకీరప్ప, కేశవరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్, దత్తురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్ ప్రదర్శనలో

# చేవెళ్ల గురుకుల విద్యార్థుల ప్రతిభ

**మొయినాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సైన్స్‌ఫెయిర్ పోటీల్లో మొయినాబాద్ మం డలంలోని తోల్కట్ట గ్రామ రెవెన్యూలో గల తెలంగాణ గురుకుల బా లికల స్వేచ్ఛాపాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబ రిచారు. 26వ తేది శనివారం టీఎస్ఎఫ్ఎ అసోసియేట్ క్లినికల్ ప్రొఫెసర్ యు.ఎస్.ఎ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర తెలం గాణ సెన్స్‌ఫెయిర్ అకాడమీ హైద్రాబాద్ 15వ రీజినల్ సైన్స్ ఆండ్ ఇంజనీరింగ్ ఫేర్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 15 వందల పాఠశాలలు వారి ప్రాజెక్టులను రిజిస్ట్రర్ చేసుకోగా అందులో ఫైనల్‌కు 25 పాఠశాల లను ఎంపీక చేసి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అందులో చేవె ళ్ల గురుకుల స్వేచ్ఛా పాఠశాల విద్యార్థులు మాన్సున్ హెల్మెట్ నమూనని ప్రదర్శించారు. ఈ హెల్మెట్ అన్ని కాలాలల్లో అంటే వర్షాలం, శీతకాలం, వేసవికాలంలో కాలానికి అనుకూలంగా ఉపయోగించే విధంగా ఉంటుందదని తెలిపారు. ద్విచక్రవ వాహన దారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది, ఈ యొక్క ప్రదర్శ నను డిపార్ట్‌మెంట్ ఆప్ ఫిజిక్స్ ఉస్మానియా యూనివర్సిటి హైద్రా బాద్‌లో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డి. రవిందర్ ( వైస్ చాన్సలర్ ఆఫ్ సుస్మానియా యూనివర్సిటి హైద్రాబాద్, గౌరవ అతిధిలు ఎస్ శ్రీధర్ సిఎస్ఐఆర్, డాక్టర్ మఖ్బుల్, అహ్మద్, డి.కరుణాసాగర (హెడ్‌డి పార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ వోయూ,హైద్రా బాద్, హజరాయ్యారు, మాన్సూన్ హెల్మెట్ యొక్క ఉపయోగాలను వివరిం చిన విద్యార్థిని సాత్వికను, నమూనాను ఎంపీక చేసిన మెంట్ టీచర్ జి. అనిత, టి.జి.టి ఫిజికల్ సైన్స్, వారిని ఈ కార్యక్రమానికి వచ్చిన అతిధిలు అభినందించారు. రాష్ట్ర స్దాయిలో జరిగిన ఫోటీల్లో చేవెళ్ల గురుకుల పాఠశాలకు మూడవ స్దానం దక్కింది, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి నమూనాను ప్రదర్శించడానికి అవకాశం ఇచ్చిన ఎచ్ఆర్ఆర్. ఆర్‌సీవో, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యాదర్శి డాక్టర్ రోనాల్డ్ రోస్‌కు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఆర్‌సీవో, కార్యదర్శి ప్రిన్సిపాల్ రమాదేవికి, విద్యార్ధి సాత్వికకు అభినందనలు తెలియజేశారు,




విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం




సమావేశంలో మాట్లాడుతున్న దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్

## మహిళలపై హింసను అరికట్టాలి

### దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ

**షాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త :**

మహిళలపై హింసను అరికట్టాలని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ తెలిపారు. ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు మంగళవారం స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమంలో భాగంగా మంగళవారం మండలం లోని తాళ్లపల్లి, బొబ్బిలిగామ గ్రామాల్లో అవగాహన సదసు ్సలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాజ్యాంగం, రాజ్యాంగ హక్కులతో పాటు శాస్త్రీయ దృక్పథంతో పిల్లలు చదవాలన్నారు. కుల,మత, ప్రాంత, లింగ బేదాలు లేని సమాజంగా మార్చాలనే విషయాన్ని క్లుప్తంగా వివరించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ఈకార్యక్రమంలో దళిత స్త్రీ శక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, మహిళలు, విద్యార్థు లు తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వినియోగించే దుకాణాలపై చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వేమనరెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** దుకాణాల ద్వారా తడి, పొడి చెత్తలనే వేర్వేరుగా సేకరించాలని మున్సిపల్ కమీషన్ పి.వేమనరెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం స్వచ్ఛసర్వేక్షన్ 2023 కార్యక్రమంపై ఆయన దుకాణదారులతో తడి, పొడి చెత్త, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కిరాణ దుకాణాలు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్, హోటల్స్, ఫంక్షన్‌హాల్స్ యాజమానులతో మాట్లాడి తడి, పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. అటవీ, వాతావరణ మార్పులు మంత్రిత్వ శాఖ ద్వారా జీఎస్ఆర్.571 (ఈ) 2021 ఆగష్టు 12న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం కల్గిన క్యారీ బ్యాగులపై ఇప్పటికే నిషేధం అమలులో ఉందని, 2022 డిసెంబర్ 31 నుంచి 120 మైక్రాన్ల వరకు కూడా ప్లాస్టిక్ కవర్లను నిషేధిస్తామని తెలిపారు. ప్రతి దుకాణం ముందు తడి, పొడి చెత్త సేకరించడానికి నీలిరంగు డబ్బా, ఆకు పచ్చ డబ్బాలను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లఘంచిన దుకాణదారులకు జరిమానా విధించబడుతుందని కమీషనర్ స్పష్టం చేశారు. మేనేజర్ మర్రి అంజిరెడ్డి, సిబ్బంది, దుకాణదారులు పాల్గొన్నారు.

## చురుకుగా వైకుంఠధామాల సుందరీకరణ పనులు

### -చైర్‌పర్సన్ పావనియాదవ్



గుంటిగూడెం వైకుంఠధామంలో పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని వైకుంఠధామాల సుందరీకరణకు అవసరమైన పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధి 7వార్డులోని గుంటిగూడెంలో మంగళవారం ఆమె అధికారులతో కలిసి పర్యటించారు. స్మశానవాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించి ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. మున్సిపల్‌లోని అన్ని కులాల వైకుంఠధామాలలో పచ్చని చెట్లు, పూలతోటలతో ఆహ్లాదకరంగా మార్చే పనులు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఇ నరేశ్‌కుమార్, ఇరిగేషన్ ఏఇ పరమేశ్, వర్క్ఇన్‌స్పెక్టర్ రాకేశ్, మాజీ వార్డుసభ్యులు సల్లూరి నర్సింగ్‌రావులు పాల్గొన్నారు.



చేవెళ్ల కాంగ్రేస్ పార్టీ మైనార్టీ నాయకుడు సయ్యద్ ఫారుఖ్ మక్క యాత్రకు వెళ్తున్న సందర్భంగా అయనను మంగళవారం పూలమాల, షాలువాతో ఘనంగా సన్మానిస్తున్న చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి (చేవెళ్ల - ప్రభాతవార్త)



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘ నాయకులు

## ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం నాయకులు

**యాచారం, నవంబర్ 29 ప్రభాతవార్త**

తెలంగాణ వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాబయ్య, మహ్మద్ సాబేర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పాఠశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించాలని, గత మూడు సంవత్సరాల నుండి కరోనా కారణంగా విద్యార్థులు ఆటలు, ఆరోగ్యాన్ని కోల్పోయారని, క్రీడల పట్ల ఆసక్తి గల విద్యార్థులు క్రీడా పోటీ లేని కారణంగా మానసికంగా, శారీరకంగా భాదప డుతున్నారన్నారు. దేశ స్థాయిలో క్రీడా క్యాలెండర్ విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థులు అయోమయంలో ఉన్నారని కనీసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక క్రీడా క్యాలెండర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మండల, జోనల్, జిల్లా స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో కనీసం క్రీడా వస్తువులు లేని కారణంగా విద్యార్థులు ఆటపాటలతో గడపాల్సిన బాల్యా న్ని కోల్పోతున్నారని, ప్రభుత్వం కనీసం రూ. 15 వేలు ప్రతి పాఠశాలకు తక్షణమే విడుదల చేయాలన్నారు. అదే విధంగా పాఠశాలల్లో ప్రతి తరగతికి గేమ్స్ పీరియడ్, యోగ ప్రతి రోజు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని, సమస్యలను విద్యాశాఖ మంత్రి, క్రీడాశాఖ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ వరం



మండల పరిషత్ కార్యాలయం వద్ద కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న రాష్ట్ర కార్మిఖ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

**కీసర,నవంబరు29,ప్రభాతవార్తః** పేదింటి ఆడపడుచులకు సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లక్ష నూటపదహరు రూపాయల పెండ్లి చేసిన ప్రతి ఇంటి ఆడపడుచులకు అందజేసి మేనమామ పాత్ర పోషించారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.కీసర మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిద గ్రామాల,దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 16 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్దానంలో నిలిచిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందని గుర్తు చేశారు.పేద ఇంటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా ఒక్క లక్ష నూట పదహరు రూపాయలు పెండ్లి చేసిన ప్రతి పేద ఇంటి కుటుంబాలకు అండగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,వైస్ చైర్మన్ జలాల్‌పురం సత్తిరెడ్డి,దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,సర్పంచ్‌లు ఆకిటి మహేందర్‌రెడ్డి, నాయకపు మాధురి,పుట్ట రాజు ముదిరాజు,మోర విమల నాగరాజు,తుంగ ధర్మేందర్,గరుగుల ఆండాలు మల్లేష్,పిడిశెట్టి పెంటయ్య,ఎంపిటిసిలు నారాయణశర్మ,జూపల్లి వెంకటేష్,పండుగ కవిత శశికాంత్,కందాడి ప్రమీల అమరేందర్‌రెడ్డి,మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,ఎంపిడిఓ రమాదేవి,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దాయన మిద్దే కిష్టయ్య ఇకలేరు

### దిగ్భ్రాంతిలో ఇన్ముల్‌నర్వ ప్రజలు, నాయకులు

### తెలుగుదేశం పార్టీలో ఆయ రూటే వేరు

**కొత్తూరు, నందిగామ, నవంబర్ 29, ప్రభాతవార్త**

తమ్ముడూ మనం బ్రతికేతే చాలు అనుకోవడం మన స్వార్థం, అవివేకం, మనకున్న గర్వం, అదే మనతోపాటు జీవించే వారు మంచిగా బ్రతికితే మనందరికి శ్రేయస్కరమని చెప్పిన ఇన్ముల్ నర్వ గ్రామానికి చెందిన మాజీ దేశం సీనియర్ నేత మిద్దే కిష్టయ్య (70) అకాల మరణం పట్ల కొత్తూరు మండలం మూగబోయింది. ప్రజలేదేవుళ్లు పార్టీయే దేవాలయంగా భావించిన ఎన్టిఆర్ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ఆయన కష్టాలొచ్చిన, కన్నీళ్లు మిగిల్చిన పార్టీని వీడలేదు. పూడగడవని కష్ట తరుణంలో ఎంతో మందికి అన్నపానీయాలిచ్చి వారి జీవితంలో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తిత్వం కల్గిన పెద్దాయన ఇకలేరనే వార్త ఉమ్మడి కొత్తూరు నందిగామ మం డల ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మానవతామూర్తి కిష్టయ్య మృతి చెందారన్న సమాచారం తెలిసిన పలువురు దేశం పార్టీ సీనియర్ నేతలు, టిఆర్ఎస్ శ్రేణులు ఎమ్మార్పీఎస్ అభిమానులు కిష్టయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ తమ ప్రగాఢ సానుభూతని తెలియజేశారు. కొత్తూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ల రవికి పితృవియోగం కల్గటం పట్ల ఉమ్మడి మండలాలతోపాటు నియోజకవర్గం ప్రజలు తీవ్ర సంతాపం. విచారం వ్యక్తం చేశారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన రోడ్డు భద్రతపై సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న ఆర్అండ్‌బి ఇఇ, ఆర్టీఓ,పలువురు అధికారులు

## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 29, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించటంతో పాటు ప్రమాదాలు జరగకుండ అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రతలపై రోడ్లు,భవనాలు, పంచాయతీరాజ్, జిల్లా రవాణాశాఖ, భారత జాతీయ రహదారుల సంస్థ, పోలీసు, ట్రాఫిక్‌పోలీసులు, ఆర్టీసి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగ జాతీయ రహదారిలతో పాటు రాజీవ్‌రహదారి ఉన్నట్లు ఆయా ప్రాంతాల్లో ఎక్కడ కూడ ప్రమాదాలు జరగకుండ అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతీయ రహదారి, రాజీవ్‌రహదారి,పలు రహదారులపై స్పీడ్ లిమిట్స్ బోర్డులు, స్పీడ్ గన్స్ కూడ ఏర్పాటు చేయాలని అన్నారు. వాహనాలు అతివేగంగ వెళ్లకుండ, ప్రమాదాలు అంటూ జరగకుండ ముందస్తు చర్యలు తీసుకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదన్నారు. గతంలో ఎక్కువగ రోడ్డు ప్రమాదాలు జరిగిన చోట మూలమలుపులు, పాఠశాలల వద్ద, కళాశాలల వద్ద సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశిచారు. పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీఓ అధికారులు ప్రత్యేకంగ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదం విషయంపై సంబంధిత శాఖల అధికారులను ఆయన అడిగి తెలుసుకుని పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని, రోడ్డు ప్రమాదాలను అరికట్టటానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాస్‌మూర్తి, ఆర్టీఓ కిషన్ నాయక్, పంచాయతీరాజ్ ఈఈ రాంమోహన్, ఆర్టీసి డిఎం చంద్రకాంత్, పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్ కమిషనర్లు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### -సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,నవంబర్ 29ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,దౌలా్తబాద్,బొంరాస్‌పేట్ మండలాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మండలాల వారిగా నిర్వహించిన సమీక్షలో ఆయా మండలాల్లోని గ్రామాల వారిగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న విద్యుత్ డీఈ వెంకన్నకు ఆదేశించారు.ప్రధానంగా గ్రామాల్లో అవసరమైయ్యే విద్యుత్ స్దంబాలు,ట్రాన్స్‌ఫార్మర్‌లు తదితర సమస్యలను ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.గ్రామాల వారిగా అవసరమయ్యే విద్యుత్ సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమావేశంలో దౌల్తాబాద్,బొంరాస్‌పేట్ మండలాల ఎంపీపీలు పటేల్ విజయ్‌కుమార్,హేమీభాయి,దౌలా్తబాద్ వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి,కొడంగల్ మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్, టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి,నాయకులు గోడల రాంరెడ్డి,మి.మోహన్‌రెడ్డి,పకీరప్ప,ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, భీములు,టీటీ.రామునాయక్,మడిగే శ్రీనివాస్, మధు, కౌన్సిలర్‌లు వెంకట్‌రెడ్డి,రమేష్‌లతో పాటు మాజీ సర్పంచ్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఆమరణ దీక్షతో ఉద్యమానికి ఊపిరి

**ఆమనగల్లు, నవంబర్29, ప్రభాతవార్త:** కెసిఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిందని ఆమనగల్లు జడ్పిటిసి అనురాధపత్యానాయక్ అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ఉద్యమించారని, అన్ని వర్గాల ప్రజలను ఏకతాటి మీదికి తీసుకువచ్చి కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళి 60ఏళ్ళ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అనతికాలంలోనే అన్ని రంగాలను అభివృద్ధి పరిచి దేశానికే ఆదర్శ రాష్ట్రంగా ముఖ్యమంత్రి కెసిఆర్ తీర్చిదిద్దారన్నారు. నవంబర్29న పురస్కరించుకుని టిఆర్ఎస్ నాయకులు, శ్రేణులు దీక్ష దివాస్ జరుపుకున్నారు. మంగళవారం పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పార్టీ కన్వినర్ పత్యానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్ష దివాస్ కార్యక్రమంలో జడ్పిటిసి అనురాధపత్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ కూడలిలలో వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డిలతో కలిసి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో చుక్క నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, గుత్తిబాలస్వామి, రూపం వెంకట్‌రెడ్డి, దేరంగుల వెంకటేశ్, రమేశ్‌నాయక్, ఎనుముల రమేశ్, పూసలి భాస్కర్, వడ్డెమోని శివకుమార్, పూసలి పరమేశ్, మల్లేశ్‌నాయక్, భీమయ్య, వస్పుల సాయిలు, కళ్యాణ్, ప్రసాద్, కిరణ్, అల్లాజి, యాదయ్య, రంజిత్, నరేందర్, రాములు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గులాబిపార్టీ శ్రేణులు

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మధుసూదన్‌రెడ్డి

**యాచారం, నవంబర్ 29 ప్రభాతవార్త**

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మండలానికి చెందిన కామ్రేడ్ మధుసూదన్‌రెడ్డి ఎన్నికయ్యారు. గత 20 సంవత్సరాలుగా గునగల్ సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా రైతులకు ఎన్నో విధాలుగా నిస్వార్థంగా సేవలందించిన మధుసూదన్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా ఉద్యమంలో, ఇబ్రహీంపట్నం ప్రాంత ంలో నిస్వార్థ సేవలు అందించిన ఆయనను నల్లగొండలో జరిగిన రైతు సంఘం మహాసభల్లో ఆయనను ఎన్నుకున్నారు. ఉద్యమ నిర్వహణలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా నిలబడి సిపిఎం నాయకులు పాషా, నరహరి, రోశయ్యల వారసత్వాన్ని ముందుకు సాగించే రథసారధి మధుసూదన్‌రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం మండల సిపిఎం కార్యదర్శి ఆలంపల్లి నర్సింహాతో పాటు పలువురు మండల స్థాయి నాయకులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌ను సన్మానిస్తున్న జడ్పిటిసి అనురాధపత్యానాయక్

## జిల్లా పరిషత్ చైర్మన్‌కు ఘన సన్మానం

**ఆమనగల్లు, నవంబర్29, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన టిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ బాలాజీసింగ్‌ను ఆమనగల్లు మండల జడ్పిటిసి అనురాధపత్యానాయక్ ఘనంగా సన్మానించారు. ఆమనగల్లు పట్టణానికి విచ్చేసిన ఠాకూర్ బాలాజీసింగ్‌ను అధికార పార్టీ శ్రేణులు కలుసుకుని అభినందనలతో ముంచెత్తారు. ఈమేరకు శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఉద్యమకారుడికి దక్కిన గౌరవంగా ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్, మాజీ ఎంపిటిసి నేనావత్ పత్యానాయక్, ఎంపిటిసి దోనాదుల కుమార్, రూపం వెంకట్‌రెడ్డి, సయ్యద్ ఖలీల్, రమేశ్‌నాయక్, సోనశ్రీనునాయక్, ఎంగలి బాలకృష్ణ, గుత్తి బాలస్వామి, ఉప్పల రాములు, యాదయ్య, పూసలి భాస్కర్ పాల్గొన్నారు.

## శివాలయం కాలనీలో విద్యుత్ స్థంభాల ఏర్పాటు



శివాలయం గుడి వద్ద నూతన విద్యుత్ స్థంభం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్

**ఆమనగల్లు, నవంబర్29, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు శివాలయం కాలనీలో విద్యుత్ సమస్యను అధిగమించేందుకు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ చర్యలు చేపట్టారు. పలు వీధులలో విద్యుత్ స్థంభాల ఆవశ్యకతను గుర్తించి మున్సిపాలిటీ, విద్యుత్‌శాఖ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకుని పలు వీధులలో నూతన విద్యుత్ స్థంభాల అమరికలను విజయవంతంగా నిర్వహించారు. శివాలయదేవాలయం, రిషి టాలెంట్ స్కూల్, బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో దెబ్బతిన్న విద్యుత్ స్థంబాల స్థానంలో నూతన విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేసి వీధిలైట్ల అమరికలు చేపట్టారు. దీంతో ఆయా కాలనీలు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్యే యాదవులకు వెంటనే క్షమాపణ చెప్పాలి

**- అఖిలభారత యాదవ మహాసభ నాయకుల డిమాండ్.**



సమావేశంలో మాట్లాడుతున్న అఖిల భారత యాదవ మహాసభ సంఘం నాయకులు

**షాద్‌నగర్, నవంబర్ 29, (ప్రభాతవార్త) :** యాదవుల ఆడపడుచు అయిన చర్లపల్లి కార్పొరేటర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ భార్య అయిన బొంతు శ్రీదేవిని కులం పేరుతో దూషిస్తూ మాట్లాడిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి వెంటనే యాదవులకు క్షమాపణ చెప్పాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు వారు స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గొల్ల కులస్తుల ఆడపడుచులను కులం పేరుతో దూషిస్తూ అవమానించడం ఎంత మాత్రం సహించలేమని, ఎమ్మెల్యే వెంటనే మా ఆడపడుచుకు, యాదవ కులస్థులకు బేషరత్తుగా క్షమాపణలు చెప్పాల్సిందే అని వారు డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యాలు చేస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టడం భావ్యమైనది కాదని, ఒక ఎమ్మెల్యేగా పలువురికి ఆదర్శంగా నిలవాల్సింది పోయి ఆడపడుచులను దూషించడం బాధకరమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డిపై తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పకపోతే అతని ఇంటిని ముట్టడిస్తామని, బయట కూడా తిరగనివ్వమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్‌యాదవ్, సీనియర్ నాయకుడు ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్, నక్కబాల్‌రాజ్‌యాదవ్, బాలమోని మల్లేష్‌యాదవ్, పద్మారం వెంకటేష్‌యాదవ్, రంగంపల్లి సర్పంచి శ్రీనివాస్‌యాదవ్, షాబాద్ మల్లేష్‌యాదవ్, నడికూడ ఆశోక్‌యాదవ్, చిన్నయ్యగారి వెంకటేష్‌యాదవ్ తదితతరులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మను అరెస్టు చేయడం అమానుషం

**- షాద్‌నగర్ వైస్సార్‌టీపీ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం.**

**షాద్‌నగర్, నవంబర్ 29, (ప్రభాతవార్త) :** వైస్సార్ టీపీ అధినేత్రి షర్మిలమ్మ ఎంతో శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నారని, ఆమె పాదయాత్రతో తెలంగాణలో వైఎస్సార్‌టీపీ పార్టీకి క్రమంగా బలపడుతుందన్న అక్కసుతోనే టీఆర్ఎస్ పార్టీ అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని షాద్‌నగర్ వైఎస్సార్ టీపీ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం అధికార టీఆర్ఎస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం ఈ మేరకు ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వైఎస్సార్‌టీపీ అధినేత్రిని అడ్డుకోవడం ఎవరి తరం కాదని, ఆమె ప్రజల మనిషి అని ప్రజల కోసమే ఆమె పనిచేస్తుందని ఆయన కొనియాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న పార్టీ ఒక్క వైస్సార్‌టీపీ పార్టీనేనని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో వైస్సార్‌టీపీ పార్టీ బలపడుతుందన్న అక్కసుతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వీధి రౌడీల్లా వ్యవహరించి బస్సును దగ్ధం చేయడం హేయమైన చర్య అని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చేబుతారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని, కేవలం అధికార పార్టీ ఆడిస్తున్నట్లు ఆడటం దురదుష్టకరమన్నారు.

## నిరుద్యోగభృతి చెల్లించాలని బిజెవైఎం నాయకుల వినతి



తహశీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న బిజెవైఎం నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలని బిజెవైఎం రాష్ట్ర ఆర్థిక సలహాదారు చిత్రంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగభృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఘట్‌కేసర్ తహశీల్దార్ విజయలక్ష్మిని కలసి వినతిపత్ర ం అందజేశారు. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భానుప్ర కాష్ పిలుపుమేరకు బిజెవైఎం నాయకులు తహసీల్ కార్యాలయం ముందు కొద్ది సేపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిసరన తెలిపారు. ఎంతోమంది అమర వీరులు ఆత్మబలిదానాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు వస్తాయని యువతీ, యువకులు ఎదురుచూ స్తున్నారని సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు భృతి ఇస్తామని ప్రకటించి అమలు చేయడంలో విఫలమయ్యారని చిత్రంజన్‌రెడ్డి విమర్శించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల బిజెవైఎం అధ్యక్షులు విక్రాంత్‌రెడ్డి, విశ్వజాధవ్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి శివకుమార్ నాయక్, ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రధానకార్యదర్శి సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అనిల్, శివకుమార్, రవితేజ, భారత్, బాబు కుమార్, శివసాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 29,(ప్రభాతవార్త):** షాద్‌నగర్ పట్టణంలో బుధవారం నిర్వహిస్తున్న రైతు బరోసా ధర్నాను విజయ వంతం చేయాలని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఒక ప్రకటనలో పెర్కో న్నారు. ధర్నా కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల్లో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన సూచించారు. ఉదయం 9:30లకు షాద్‌నగర్ చౌర స్తాలో ధర్నా ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. పార్టీ నాయ కులు సమయానికి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అక్రమ ఇసుక తరలింపును అరికట్టాలని గ్రామకమిటీల ఏర్పాటు

**-ఆర్ఐలు రవిచారి,రవినాయక్**

**బొంరాస్‌పేట్, నవంబర్29, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మహంతీపూర్ గ్రామంలో అక్రమ ఇసుక తరలింపును అరికట్టేందుకు మంగళవారం నాడు గ్రామకమిటీని ఆర్ఐలు రవిచారి, రవినాయక్‌లు గ్రామ సర్పంచ్ అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈ కమిటీలోని సభ్యులు గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలింపును అరికట్టేందుకు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామం నుండి రాత్రి సమయంలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను అరికట్టేందుకు గ్రామంలో ఉన్న విఆర్ఎల సహాయంతో అడ్డుకొని రెవ్వెన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కమిటీ సభ్యలకు సూచించారు. ఇసుక తరలింపు వలన వాగుకు చూట్టూపక్కల ఉన్న రైతుల బోరుబావులు, వాగులో నీరు ఎండిపోయి భూగర్భ జలాలు లేకపోవడంతో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని గ్రామస్తులు రెవెన్యూ సిబ్బందికి తెల్పడంతో వారు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## నేడు పోడుభూములపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా

**కుల్కచర్ల;నవంబర్29, ప్రభాతవార్త;** నేడు పరిగి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో మహధర్నా కార్యక్రమం నిర్వ హిస్తున్నామని కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, డిసిసి మాజి ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి అన్నారు. మంగలవారం కల్కచర్ల మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహకులు పరిగి మాజి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి హాజనవుతున్న సందర్భంగా పోడు భూముల అబ్దిదారులు, ప్రభుత్వ భూముల హక్కుదారులు అదిక సంఖ్యలో పాల్గొని మహధర్నా విజయవంతం చేయాలని వారు కోరారు.

## నిరుద్యోగ యువత ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి

**పిఆర్ఓ అర్జున్‌కుమార్**

**చేవెళ్ల, నవంబర్ 29, ప్రభాతవార్త**

ఉద్యోగం లేదని నిరుద్యోగ యువత బాద పడకుడదని, నిరుద్యోగ యువత ఉద్యోగాలను కల్పించే స్థాయికి ఎదగాలని పాలమూరు యునివర్సిటి పిఆర్ఓ డాక్టర్ ఎస్ఎన్ అర్జున్‌కుమార్ సూచించారు. మంగళవారం చేవెళ్లలోని రీహ స్కూల్ అఫ్ బిజినెస్ కాలేజీలో స్మార్ట్ కెరియర్ ఎంబిఎ తరువాత ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా పాలమూరు యునివర్సిటి పిఆర్ఓ డాక్టర్ ఎస్ఎన్ అర్జున్‌కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగులు నైపుణ్యత ఉంటే ఎంతటివిజయమైన సాదించవచ్చన్నారు. భావవ్యక్తి కోణంలో మెళకువలు, ఉద్యోగం కోసం కాదని, ఉద్యోగాలు కల్పి ంచే వారుగా ఎదుగాలన్నారు. స్మార్ట్ గోల్స్‌కి స్మార్ట్ భవిష్యత్తు ఉంటుందన్నారు. భవిష్యత్తులో మేనేజర్లుగా ఎదగటానికి మెళకువలను నెర్చుకోవాలన్నారు. కళాశాల చైర్మన్ రహమతున్నిసా బేగం సాహెబ్, సెక్రటరి సయ్యద్ ఖలీల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్ తదతరులు పాల్గొన్నారు.



ఎంబిఎలో నేపణ్యం సాదించిన విద్యార్థినికి మెమోంటోను అందజేస్తున్న పాలమూరు యునివర్సిటి పిఆర్ఓ డాక్టర్ ఎస్ఎన్ అర్జున్‌కుమార్



బస్టాండ్‌లో అన్నదానం చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

## లయన్స్‌క్లబ్ అన్నదానం

**ఆమనగల్లు, నవంబర్29, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్, మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి లయన్ రాధాకృష్ణ, క్లబ్ అధ్యక్షులు బైరి కర్ణాకర్‌రెడ్డిల వివాహ వార్షికోత్సవాల సంధర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. బస్టాండ్ ఆవరణలో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించి వందల మందికి అన్నదానం చేశారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని ప్రజల విశ్వాసమని అందుకే లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ మెండెం చంద్రశేఖర్, జోన్ చైర్మన్ కసిరెడ్డి రాంరెడ్డి, క్లబ్ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కర్నాటి కొండల్‌రెడ్డి, ఎంగలి బాలకృష్ణ, పాపిశెట్టి రాము, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, పాండురెడ్డి, వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, పిఆర్‌టి ఎంఏ పాష తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

**యాచారం, నవంబర్ 29 ప్రభాతవార్త**

టిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కెసితండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ నాయకులు శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, నాయకులు కారంగి యాదయ్యగౌడ్, ఒరుగంటి యాదయ్యగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు జేర్పుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయినాథుని 11వ వార్షికోత్సవ వేడుకలు

**శంకర్‌పల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సాయినగర్ కాలనీలోని సాయిబాబా ఆలయం 11వ వార్షికోత్సవ వేడుకలు డిసెంబర్ 1న గురువారం నిర్వహించడం జరుగుతుందని శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వామి వారి పూజల్లో పాల్గొని హారతి కార్యక్రమంలో పాల్గొని సాయినాథుని కృపకు పరవశం కావాలన్నారు. భజన భక్తుల బృందం మహిళలతో పెద్ద ఎత్తున్న పల్లకి సేవ ఊరేగింపు సాయి మందిరం నుండి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, భక్తులు, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సాయినాథుని సేవలో పాల్గొన్నాలని తెలిపారు.

## కొత్తూర్‌లో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం



టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆదేశాల మేరకు కొత్తూర్ పురపాలక ప్రాంత టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్యఅతిథులుగా చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, వైస్ చైర్‌పర్సన్ దోలి రవీందర్ పాల్గొన్నారు. రేపటి నుంచి బూత్ కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఈకార్యకమంలో పురపాలక ప్రాంత ఇంచార్జీ పెంటనోళ్ల యాదగిరి, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, జయమ్మజనార్దన్, ప్రసన్నలతాయాదయ్య, మాధవరెడ్డి, దేవేందర్, జోగు బాల్‌రాజ్, శివకుమార్, కర్నాలు లక్ష్మయ్య, రవినాయక్, కుమ్మరి ఆంజనేయులు, ఆనంద్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, వెంకటేష్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్ చారి, పట్నం చంద్రయ్య, కోస్గి యాదయ్య, పీర్లగూడెం శంకరయ్య, ఎండీ మిస్కిన్, దిలీప్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, నరసింహాగౌడ్, రాజేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## కార్పొరేటర్ శ్రీదేవిపై ఎమ్మెల్యే అనుచితవ్యాఖ్యలకు ఖండన

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్‌పై ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఘట్‌కేసర్ యాదవ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని యాదవ సంఘం ఆవరణలో మంగళవారం సంఘ నాయకులు మాట్లాడుతూ మహిళా కార్పొరేటర్ శ్రీదేవిని అవమానిసూ_ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి యాదవ కులాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై బీసీ, యాదవ సంఘాలు మండిపతున్నాయని ఆయన తిరిగి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహంచబోమని వారు స్పష్టం చేశారు. ఈసమావేశంలో యాదవ సంఘం అధ్యక్షులు వేల్పుల రామకృష్ణ, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, నాయకులు ముల్లి జంగయ్యయాదవ్, అంజయ్య, రాధాకృష్ణ, లక్ష్మణ్, జంగయ్య, గణేశ్, లక్ష్మణ్, వెంకటేశ్, కుమార్, వీరేందర్, మల్లేశ్, యాదగిరి, బాల్‌నర్సింహ్మా, రాజేందర్, శివకుమార్, భరత్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

## సీఎం సహాయనిధి పేదలకు వరం

**కొత్తూర్, నవంబర్ 29, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని కోడిచెర్ల తండా గ్రామానికి చెందిన లోక్యానాయక్‌కు రూ.36వేల సీఎం సహాయనిధి చెక్కును టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ సమక్షంలో కొత్తూర్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కేసీఆర్ నేతృత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను కష్టకాలంలో అన్ని రకాలుగా ఆదుకునేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు.

## బాబుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

**డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**



బాబుకు ఆర్థిక సాయం అందజేస్తున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి తదితరులు

**పూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న గంగన్నగూడెం బాబుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి బరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న పూడూరు మండలంపరిధిలోని కండ్లపల్లి గ్రామానికి చెందిన గంగన్నగూడెబాబును మంగళవారం ఆయన నివాసంలో పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం సొంతంగా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపట్ల ప్రత్యేకదృష్టిని సారించిందని వివరించారు. అనంతరం కండ్లపల్లి గ్రామంలోని ప్రధాన కూడలిలోఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీశైలంగౌడ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎం మాధవ్, ఎస్ నర్సన్న, కె.వెంకటయ్య మల్లేశ్, వెంకటేశం. అశోక్‌గౌడ్, బాలకిష్టయ్య, కె నర్సింలు, సిహెచ్, మల్లేశ్, రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అందరు ఐక్యంగా ఉండాలి



అంతర్గత మురుగు కాలువ పనులు ప్రారంభిస్తున్న జడ్పిటీసీ

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 29,(ప్రభాతవార్త):** గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలందరు ఐక్యంగా ఉండాలని జడ్పిటీసీ బంగారు స్వరూపరాములు అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఆమె అంతర్గత మురుగు కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ నిధుల నుంచి మంజరైన ఐదు లక్షలతో అంతర్గత మురుగు కాలువ పనులు చేపడుతున్నట్లు ఆమె వివరించారు. గ్రామాల్లో అంతర్గత మురుగు కాలువలు నిర్మించడం వల్లన మురుగు నీరు బయట పారకుండ ఉంటుందని తెలిపారు. దీంతో కాలనీలు శుభ్రంగ ఉంటాయని ఆమె అన్నారు. కాలనీలలో దోమలు, ఈగల బెడద పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. ప్రజలు తమ పరసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగ ఉంచుకోవాలని పెర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులందరికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రెమ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి కృష్ణ, ఎంపీటీసీ రజిత, గ్రామస్తులు సలీం, రజాక్, వెంకటయ్య, మసూద్, షరీప్ తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దేషిస్తే సహించేది లేదు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 29, (ప్రభాతవార్త):** కులం పేరుతో దూషిస్తే సహించేది లేదని జిల్లెడు చౌదరిగూడ మండల యాదవ సంఘం అధ్యక్షుడు గొల్ల మల్లేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలెకరులతో మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన కార్పోరేటర్ బొంతు శ్రీదేవిని కులం పేరుతో దూషించిన ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి క్షమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఓ మహిళ అని చూడకుండ అగ్రకుల పెత్తనం చేస్తు బీసిలను కించపరిచే విదంగా మాట్లాడడం సరికాదని అన్నారు. మల్లి ఇలాంటి సంఘంటనలు పునరావృతం అయితే పరినామాలు వేరే రకంగా ఉంటాయని హెచ్చారించారు.

**PUBLIC NOTICE**

Notice is hereby given to General Public that my client is intending to purchase a Plot bearing No.84 Northern Part, an extent of 50 Sq.Yrds and Plot No.85, admeasuring 100 Sq.Yds., total admeasuring of 150 Sq.Yrds or 125.4 Sq.Mtrs., in Survey No.26 and 27 (Parts), Situated at Narapally Village, Pocharam Municipality, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District from its owner Sri. Maadugula Vipul Kumar, S/o. M.Narsimha, R/o.H.No.8-12-95/g1/51 np. Plot No.51, Greenlands Colony, Bhupesh Gupta Nagar, Opp.Arunodaya Hospital, Meerpet, Ranga Reddy District- 500 097, being bounded by **NORTH**: Plot No.85/A, **SOUTH:** Plot No.84 Southern Part, **EAST:** 33' Wide Road. **WEST:** Plot Nos.96 and 97 and is in the process of making advance sale consideration.

Any person or persons having or claiming any right, title, interest or estate whatsoever against or in respect of the said land or any part thereof by way of inheritance, mortgage, possession, Sale, Share, gift, exchange, lease, grant/devise, Contract, Charge, trust, maintenance/easement,transferd, license, bequest or otherwise or any other right or interest or whatsoever, are hereby required to give notice of the same in writing to the undersigned at office address H.No.1-4-24, Road No.2, Amrutha Avenue, Bandlaguda Jagir, Gandipet Mandal, R.R. District, Hyderabad- 500 086, within 15 days from the date of Publication hereof together with copies of all documents on the basis of which such claims are made, failing which, any such right, title, interest or claim, if any, shall be deemed to have been waived for all intends and purposes and shall not be binding on my client and my client will proceed with the execution and the registration of the Sale Deed in respect of the said land.

Sd/-**JAYAKUMAR,**
Advocate
H.No.1-4-24, Amrutha Avenue,
Bandlaguda Jagir,
Gandipet Mandal, R.R.District,
Hyderabad- 500 086.
**Cell: 9885754399, 6303724109.**

